
# అభ్యర్థులకు దడపుట్టిస్తున్న సొంత పార్టీ నేతలు



హైదరాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త: అన్నా ..నమస్తే అంటూ వినయం ప్రదర్శిస్తాయి. పొద్దున లేచింది మొదలు నిద్రపోయే వరకు వెంటనే ఉంటారు. సాయానికి సిద్ధమంటారు. వెన్నంటూ ఉంటూ వెన్నుపోటు పొడిచే సొంతపార్టీ నేతల వ్యవమరాం అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తి స్తుంది. ఆపార్టీ ఈపార్టీ అన్నతేడా లేకుండా ప్రధాన పార్టీల్లో ఉన్న ఈతీరు తుది ఫలి తాలపై ప్రభావం చూపుతుందన్న భయం అభ్యర్థుల్ని వెంటాడు తుంది. పైకి పార్టీకోసం పని చేస్తున్నట్లు కనిపించినా.. లోగుట్టగా చక్రం తిప్పుతున్న వైనంతో పలువురు అభ్యర్థుల జాతకాలు తిరగబడటం ఖాయ మంటున్నారు. పైకి చిరునవ్వులు చిందిస్తూ ..కడుపులో కత్తులు పెట్టుకున్న నేతలతో వచ్చిపడే పరిణామాల్ని ఊహించలేక తలలు పట్టుకుంటు న్నారు. పలువురు అభ్యర్థులు ఇలాంటి వారిని కలుపుకుపోలేక ..ఆదే సమ యంలో విడవలేక వారు పండుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. విభేదాల తో తూర్పు పడమరలుగా ఉన్న నేతల్ని పార్టీ ముఖ్యనేతలు రంగంలోకి దిగి సయోధ్య చేసినా వారిని నమ్మెపరిస్థితుల్లో అభ్యర్థులు ఉండటం లేదు.

**ఎందుకిలా..** బరిలో తాము ఉంటామని భావించిన వారు కొందరైతే.. ముందు నుంచి అంతగా పొసగని వైనాలు కూడా కడుపులో కత్తులు పెట్టుకుని పనిచేయడానికి కారణం. మరో ఆసక్తికరణమైన విషయం ఏమిటంటే కొందరు అభ్యర్థుల గెలుపుతో తమ రాజకీయ ఎదుగుదలకు ఇబ్బందికరంగా మారే సమీకరణాలు కూడా కారణంగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే కొందరు అభ్యర్థుల తీరుతో కూడా కార్పొరేటర్లు ..చోటా నేతలు అవమానకరంగా భావించి దెబ్బకు దెబ్బ తీయాలన్నట్లుగా వ్యవహరిస్తుండటం విశేషం. గ్రేటర్ పరిధిలోని అధికార పార్టీకి చెందిన ఓఅభ్యర్థికి హుషారు ఎక్కువ. తనతో కలవని నేతలను తప్పుపట్టే ఆయన తీరు నచ్చకున్నా పార్టీకోసం పనిచేస్తుంటారు. అయితే వారిని సందేహంగా చూస్తూ.. చిన్నబుచ్చేలా మాట్లాడటంతో సదరు నేతలంతా ఆవేదన చెందుతున్నారు. మాటలతో తమకు అవమానిస్తున్న సదరు అభ్యర్థికి తమ తడాఖా ఏమిటో చూపించాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. నగరశివారు నియోజకవర్గానికి చెందిన నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేత ఒకరు టికెట్ ఆశించారు. కానీ..సమీకరణాల కారణంగా దక్కలేదు. దీంతో ఆనేత అభ్యర్థి విషయంలో గుర్రుగా ఉన్నారు. ఈపరిస్థితికి చెక్‌పెడుతూ బిఆర్ఎస్ ముఖ్యనేత చొరవ ప్రదర్శించి ఇరువురి మధ్య రాజీ కుదుర్చారు. అయినా వారిద్దరిమధ్య దూరం తగ్గలేదు. అతి కష్టంమీద సయోధ్య కుదిర్చినప్పటికీ సదరు నేతను అభ్యర్థి నమ్మట్లేదట. పాతవైరాన్ని మరిచి ప్రచారం చేస్తున్నా నమ్మకపోవటమా ?అన్న ఆవేదన వ్యక్తం చేస్తూ తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితి గ్రేటర్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో నెలకొంది. తమపార్టీ అభ్యర్థుల్ని తామే ఓడించేందుకు పావులు కదుపుతున్న తీరుతో పలు నియోజకవర్గాల్లో రాజకీయం ఆసక్తికరంగా మారింది.



# హైదరాబాద్ వార్త

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావే : మంత్రి హారీష్ రావు

**సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించండి**

నాచారం, నవంబర్ 8 ప్రభాతవార్త: మల్లా కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావే అని మంత్రి హారీష్ రావు ఆరోపించారు. మల్లాపూర్‌లోని విఎన్ఆర్‌గార్డెన్‌లో నిర్వహించిన ఉప్పల్ నయోజక వర్గ మహిళా ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రి హారీష్ రావు మాట్లాడుతూ అన్ని రాంగాల్లో సంక్షేమం అభివృద్ధిని చేసి చూపించిన సీఎం కేసీఆర్‌ను మరో సారి గెలిపించాలని, ఉప్పల్ నియోజక వర్గం కోసం నిరంతరం కృషి చేస్తున్న నా స్నేహితుడైన బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ వచ్చాక మంచినీటి సమస్య తీరిందని,పేదవారికి బిల్లులు లేవన్నారు. మిషన్ భగీరథకు కేంద్రం అవార్డుల మీద అవార్డులు ఇచ్చిందని కానీ ప్రధాని నరేంద్రమోది వచ్చి పచ్చిఅబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. మోది ఢిల్లీలో అవార్డులు ఇస్తారని హైదరాబాద్‌కు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హాయాంలో గల్లికో పేకాట క్లబ్బులు ఉండేవని పేకాట క్లబ్బుల నుంచి కాంగ్రెస్ వారి జేబుల్లోకి కోట్లాది రూపాలయలు వెళ్లేవన్నారు.అనంతరం ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను ఎక్కడికి వెళ్లినా మహిళలు ఆదరిస్తున్నారని వారందరికి కృతజ్ఞతలు అన్నారు. బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వార అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగి రెడ్డి సోమశేకర్ రెడ్డి, కార్పోరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డితో పాటు పలువురు మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హారీష్ రావు, చిత్రంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## ప్రజలందరి ప్రాతినిధ్యం ద్వారానే న్యాయవ్యవస్థ అభివృద్ధి

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద**

చిక్కడపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త: ప్రజలందరి ప్రాతినిధ్యం ద్వారానే న్యాయవ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద అభిప్రాయపడ్డారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.లా కళాశాల ఆధ్వర్యంలో లీడ్ ఇండియా, నల్సా సహకారంతో 'పౌరుడు-సెంట్రిక్ గవర్నెన్స్-పారదర్శకత అవసరం-ముందున్న సవాళ్ళు, స్ట్రాటజీల సంస్కరణల-హైబ్రిడ్ మోడ్' అంశంపై మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సెమినార్‌ను ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ సూరేపల్లి నంద ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వాలలో సరైన పాలనా వ్యవస్థ, వ్యవస్థీకృతమైన న్యాయవ్యవస్థలో ప్రజాస్వామ్యయుత సంస్థల ఆవశ్యకత అవసరమన్నారు. మహీంద్ర విశ్వవిద్యాలయం డీన్(లా) డాక్టర్ వి.బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలను సంతృప్తిపరిచే న్యాయవ్యవస్థ నేడు చాలా అవసరమని, ఫలితంగా అవినీతి రహిత అభివృద్ధి సాధ్యమన్నారు. సరళీకృత పారిశ్రామికీకరణ, కోవిడైజేషన్ గురించి మాట్లాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పివి.రమణకుమార్, అంబేద్కర్ లా కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ పద్మజ నలిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రూపొందించిన సావనీర్‌ను జస్టిస్ సూరేపల్లి నంద ఆవిష్కరించారు.

## రాజకీయం చేస్తే ఊరుకోం

తార్నాక, నవంబర్ 8 ప్రభాతవార్త: పవన్ కళ్యాణ్ ఒక బ్రోకర్ అంటూ ఓ.యూ విధ్యార్థులు ఆరోపించారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట బుధవారం పవన్ కల్యాణ్ వాఖ్యలకు నిరసనగా విద్యార్థులు ప్లకార్డులతో గోబ్యాక్ పవన్ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణాలో ఎప్పుడు కూడ పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలపై పోరాడలేదని పవన్ ఇక్కడ రాజకీయాలు చేస్తే ఊరుకోమని ఆయనను తరిమికొడుతామని ఓ.యూ జేఏసీ చైర్మన్ డా. అర్జున్ బాబు హెచ్చరించారు. తెలంగాణలో మన ఆంధ్రవాళ్లని తరిమికొదదుతున్నారని ఆంధ్రాలో చెప్పుతాడని ఇక్కడికి వచ్చి నాకు మీరంటే ప్రాణం అంటాడని ఎద్దేవ చేశాడు. సినిమాలో అందరి కష్టంతో పవన్ కల్యాణ్ హీరో కావచ్చు కాని ప్రజా జీవితంలో ఈయన డ్రామాలు నాటకాలు నడువవన్నారు. ప్యాకేజీలకు ఆశపడితే హీరోఅని ఎవరు అనరని డా. అర్జున్ బాబు ఆరోపించారు.

## పీజేఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తా..

**ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి**



ఫిల్మ్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త : ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలు నాలో నాన్నను చూసుకుంటున్నారని ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, దివంగత పి.జనార్ధన్‌రెడ్డి కుమార్తె పి.విజయా రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందితే పిజెఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని ఆమె స్పష్టం చేశారు. ఖైరతాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలుపొందితే ఇటీవల సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ నాయకత్వంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళి అమలు పరుస్తామన్నారు. పిజెఆర్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తానని ఆమె వెల్లడించారు. బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు దానం నాగేందర్, చింతల రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేలుగా పని చేసినప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. పి. జనార్ధన్‌రెడ్డి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంత వాసులందరికీ ఇదే నియోజకవర్గంలో బస్తీలను ఏర్పాటు చేసి ఇళ్ళను నిర్మిస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎక్కడో జిల్లాలోని సుదూర ప్రాంతంలో డబల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇస్తున్నారని దుయ్యబట్టారు. . అన్ని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరుస్తామని, జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని విజయారెడ్డి హామి ఇచ్చారు. ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా పనిచేసిన చింతల రామచంద్రారెడ్డి, దానం నాగేందర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రజలకు అందుబాటులోలేరని ఆమె విమర్శించారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ జానకిరామరాజు



హైదర్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీలో రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి. హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జానకిరామరాజు ఆధ్వర్యంలో పలువురు యువకులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వందల సంఖ్యలో యూత్ సభ్యులు, యువనాయకులతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీకి రోజురోజుకు మద్దతు తగ్గుతోందని, రానున్నది కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయఢంకా మోగించి అధికారంలోనికి రావడం ఖాయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీ నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేసేందుకు ర్యాలీగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే అభ్యర్థి అరికెపూడి గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున ర్యాలీలు, పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో అడుగడుగునా నీరాజనం పలుకుతూ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ తమ నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివేకానందనగర్‌లోని తన ఇంటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు వచ్చారు.భారీ జనసందోహం మధ్య, డప్పు,చప్పుళ్లు, బ్యాండ్‌తో పెద్దఎత్తున బైక్,కారు ర్యాలీగా బయలుదేరి దారిలోని వివేకానందనగర్‌లోని రామాలయం,హైదర్‌నగర్‌లోని విజయ దుర్గ మైసమ్మ టెంపుల్,గంగారంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్ తుల్జాభవానీ దేవాలయం వద్దకు చేరుకుని ఆనవాయితీగా అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేశారు. అక్కడి నుంచి జోనల్ కార్యాలయానికి చేరుకుని చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు హమీద్‌పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, రోజాదేవి,రంగారావు,మంజుల రఘునాథ్‌రెడ్డి, సిందూ ఆదర్శరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలుఅభిమానులు,మహిళలు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుభంద సంఘాల ప్రతినిధులతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కెపి విశాల్‌గౌడ్ ఆధ్వర్యంలో చేరికలు

పేట్ బషీరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు, పేదవాడు ఇల్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్న మూడు లక్షల రూపాయలు అందించడంలో రాష్ట్ర ప్రభుత ్వం వైఫల్యం చెందినందుకు 129 సూరారం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణనగర్‌లో బుధవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 120మంది కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కెపి విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని విశాల్‌గౌడ్ ప్రారంభించారు.

## డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ నామినేషన్



కంటోన్మెంట్, నవంబర్ 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజ కవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ బుదవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ కుమారుడు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ కూడా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయం

**బీఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది**

**మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్**



నామినేషన్ పత్రాలు ఆర్వోకు అందిస్తున్న ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్

ధర్నాచౌక్, నవంబర్ 8, ప్రభాతవార్త: తెలంగాణలో ఈసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని మాజీ ఎంపీ, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ముషీరాబాద్ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఆయన ముషీరాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి లక్ష్మీ నారాయణకు అందచేసిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ముషీరాబాద్‌లో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ హాయాంలో జరిగింది తప్ప గత పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రజల నమ్మకాన్ని బీఆర్ఎస్ పోగొట్టుకుందని, ఇక తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ అధికారమేనని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్‌హుస్సేన్, రామకృష్ణ, రాజు పాల్గొని, అంజన్‌కుమార్‌యాదవ్‌ను బలపరిచారు.



కాంగ్రెస్‌లో చేరిన అంబర్‌పేట నాయకులు

## దేవాలయం సలహా కమిటి అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన ప్రసాద్



కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనం చేస్తున్న కరుణాకర్‌రెడ్డి

సైఫాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం స్థానిక సలహా కమిటి అధ్యక్షుడిగా డివిఆర్‌కె ప్రసాద్ బుధవారం దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 140 కోట్లాది మంది హిందువుల భక్తుల ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అని ప్రపంచంలోని హిందువులందరూ జీవితంలో ఒకసారైన శ్రీవారిని దర్శించుకోవాలనే ఏకాభిప్రాయంతో ఉన్నారని తెలిపారు. హిందువులందరిని ఏకం చేసి హైందవ మతాన్ని కాపాడటం కోసం కృషి చేస్తున్నామన్నారు. టిటిడి పాలక మండలి హైందవ ధర్మ వ్యాప్తి కోసం గతంలో అనేక కార్యక్రమాలను చేపట్టిందని, ఇటీవల టిటిడి బోర్డు కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు పలు కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగిందని కరుణాకర్‌రెడ్డి వివరించారు. డివిఆ ర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ దేవాలయం అధ్యక్షుడిగా అవ కాశం కల్పించిన ఎపి సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతీరెడ్డి, కరుణాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్‌ను ఓడించే దమ్ము ఎవరికి లేదు: తలసాని



ప్రచార యాత్రలో తలసాని నుదుట కుంకుమ బోట్టు పెడుతున్న మహిళ, ఎమ్మెల్యే కాలేరు వెకంటేష్

హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త: బుధవారం బాగ్ అంబర్‌పేటలోని గజానంద్ గడ్డలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారయాత్రలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ యాత్ర పాముల బస్తీ, పోచమ్మబస్తీ, కూర్మబస్తీ మీదగా గంగాబౌలి వరకు పెద్ద ఎత్తున సాగింది. అడుగుడున వారికి ప్రజలు, కార్యకర్త లు, మహిళలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్, కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్దిని వివరించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘన మైన మేజారిటి అందించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్‌ను ఓడించే దమ్ము ఎవరికి లేదని, మా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అని స్థానిక ప్రజలు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం పరిశీలకులు గండ్ర మోహన్‌రెడ్డి, కార్పోరేట ర్ పద్మా వెంకట్‌రెడ్డి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు..** ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్ సమక్షంలో నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోట్ల రామకృష్ణ బిఆర్ఎస్‌లో చేరారు.

## బరిలో ఎంత మంది దిగినా రాజేంద్రనగర్‌లో గెలుపు నాదే

**ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ చేసిన అభివృద్ధిని చూసి అండగా నిలవండి**



బిఆర్ఎస్‌లో చేరుతున్న ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులకు గులాబి కండువలు కప్పతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 8 ప్రభాతవార్త : ఎన్నికల బరిలో ఎంత మంది ఉన్నా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గెలుపు నాదేనని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్ అస్లాంల నేతృత్వంలో సుమారు 100.మంది ఎఐఎం, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి ప్రకాశ్‌గౌడ్ గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15.ఏళ్లుగా రాజేంద్రనగర్ అభివృద్ధి కోసం రేయింబవళ్లూ కష్టపడ్డామని, తాము చేసిన అభివృ ద్ధి కళ్లముందే కనిపిస్తుందని, దాన్ని చూసి మరోమారు నాకే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. 2009.లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్నీ కుగ్రామాలే ఉండేవని, ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడం వలన నేడు హైటెక్ సిటీకీ ధీటుగా మారాయన్నారు. వేల కోట్ల రూపాయలను వెచ్చించి మౌళిక వసతులు కల్పించామని, ఫలితంగా ఇక్కడి భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చి ఈ ప్రాంత ప్రజలంతా కోటీశ్వరులుగా మారార న్నారు. ఇటీవల కోకాపేట్‌లో నిర్వహించిన వేలం పాటలో ఎకరం ఏకంగా రూ.100.కోట్లు పలికిందని, ఇంత డిమాండ్ రావడానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు చేసిన అభివృద్ధి కారణమన్నారు. సమైక్య పాలనలో సంక్రాంతి వచ్చిందంటే చాలు మహిళలు బిందెలతో ట్యాం కర్ల వద్ద పోట్లాడుకునే వారిని, ఇప్పుడా పరిస్థితి ఎక్కడా లేదన్నారు. ఇంటింటికి నల్లాల ద్వారా సురక్షితమైన నీటిని సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని తెలిపారు. ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు, సీఎం సహాయ నిధి, రైతు బంధు, రైతు భీమా ఇలా అనేక పతకాలను అర్హులందరికి అందిస్తున్నామన్నారు. ప్రతీ ఇంటికి ఈ పతకాలు చేరుతున్నాయని, వారంతా బిఆర్ఎస్‌కే అనుకూలంగా ఉంటున్నారని, గెలుపు కోసం కాకుండా మెజారిటీని పెంచుకునేందుకే తాము ప్రచారం చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజు, మల్లేష్ యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జయరాజ్, శశికుమార్, అక్షయ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖైరతాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు

ఖైరతాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త: ఖైరతాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ తమ నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్ దోత్రేకు దాఖలు చేశారు. దానంతో పాటు పలువురు నేతలు ఉన్నారు. అంతకుముందు అట్టహాసపంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. దానం నాగేందర్, ఎన్నికల నియమ నిబంధనలు పాటించారు. ఖైరతాబాద్ నియోజక వర్గం పరిధిలోని పలు డివిజన్‌లలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు రాజ్‌దూత్ సమీపంలోని ద్వారకా హోటల్ నుంచి అమ్మవారి వరకు ర్యాలీగా తరలివెళ్లారు. అధిక సంఖ్యలో దానం అభిమానులైన యువత, సేవా సంఘాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న రేవంత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబర్ 8, ప్రభాతవార్త : సీనియర్ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలు వందలాదిగా కలిసి టిపిసిసి అధ్యక్షులు, మల్కాజగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంలో రేవంత్‌రెడ్డి కొలన్ శ్రీనివాస్ రెడ్డికి అదేవిధంగా కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేస్తామని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో జరగబోయే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి అవుతారని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరడం అభినందనీయం : మంత్రి తలసాని



మంత్రి తలసాని సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

కంటోన్మెంట్, నవంబర్ 8 ప్రభాతవార్త: అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల మనసులు గెలుచుకున్నది బిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నేతలు మంత్రి తలసాని సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోఎక్కడా లేని విధంగా అమలైయ్యాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధికి ఆకర్షితులై అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బేగంపేటకు చెందిన టిడిపి నాయకులు అన్వర్, అమీద్, ఫయాజ్, రఘు, సాయినాథ్, సుభాని, సాయి, సాగర్‌లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు**



హైదరాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త: ఆకర్షణీయమైన నాటకాలతో క్రీక్‌ప్లానెట్ స్కూల్, సీనియర్ సీడ్స్ క్యాంపస్2 వార్షికోత్స వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పిజెఆర్‌స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ హాజరవ్వగా.. చైర్మన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మన్‌పాండురంగాచారి, వ్యవస్థాపకులు నరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దామరిస్ ప్రారంభ ఉపన్యాసం చేయగా అనంతరం విశిష్ట అతిధులు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ప్రిన్సిపల్ థామరిస్ 2023-24 సంవత్సరానికి వార్షిక నివేదికను సమర్పించారు. ఈసందర్భంగా 3,4తరగతుల విద్యార్థులు "కాస్మిక్ విజన్ 2070 "అనే థీమ్‌ను వర్ణిస్తూ అద్భుతమైన నృత్యప్రదర్శన చేశారు. అలాగే ఉన్నతపాఠశాల విద్యార్థులు అవతార్ వేషాదారణతో మార్వెల్ గీతంతో ఆకట్టుకున్నారు. అంతేకాకుండా రష్యన్, చైనీస్, అమెరికన్, భారతీయ కళా ప్రక్రియల అద్భుతమైన ప్రదర్శన చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈసందర్భంగా వివిధ సిసిఏ కార్యక్రమాల్లో విజేతలుగా గెలుపొందిన విజేతలకు రన్నరప్ రోలింగ్ ట్రోఫీలను అతిధులు లక్ష్మీనారాయణ, శీనయ్యలు ట్రోఫీలు అందజేశారు. విద్యార్థులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

## తెలుగు ముస్లింల (సెటిలర్స్) సమావేశం

మూసాపేట, నవంబర్ 8, ప్రభాతవార్త : గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలో బుధవారం తెలుగు ముస్లింల (సెటిలర్స్) సమావేశం ఎం.ఎ.రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎ.రసూల్ మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించుకోవడం జరిగిందన్నారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కారం కొరకు త్వరలో ప్రజాప్రతినిధుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ముస్లిం మైనార్టీ జనాభాలో ఈ వర్గం సుమారుగా 40శాతం ఉందని కానీ అందుకు తగట్టుగా పార్టీపరంగా పదవులు గానీ, ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలుగానీ తమకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి హెచ్ఎల్ కాలనీ, ఉషోదయ కాలనీ, శ్రీవెన్ ఎన్‌క్లేవ్, బాలాజీ లే అవుట్ కాలనీల నుండి సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి లాల్ మహ్మద్, అమీరుద్దీన్, మహబూబ్, రెహ్మాన్, తమలుద్దీన్, ఖాదర్ మొదలైనవారు హాజరయ్యారు.

## మాగంటి క్యాంపు కార్యాలయంలో సమావేశం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాగంటి

ఫిల్మ్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు రాజ్‌కుమార్ పటేల్, సిఎన్‌రెడ్డి, దేదీప్యరావు, డివిజన్ అధ్యక్షులు సంతోష్, సంజీవ్, కృష్ణ మోహన్, ప్రదీప్, అప్పు, డివిజన్ నాయకులు విజయ్‌కుమార్, రామకృష్ణ, నజీర్, కో ఆర్డినేటర్ విజయ్ సింహారెడ్డి, బసవరాజు, డాక్టర్ అఫ్తాబ్, జావీద్, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

**యూసఫైన్ దర్గాలో మాగంటి ప్రత్యేక పూజలు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ గురువారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా నాంపల్లిలోని యూసఫైన్ దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపినాథ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలను సమానత్వగా చూడటమే నాయకుని లక్షణమని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అన్ని కులమతాలవారికి సమాన అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూసఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, డివిజన్ నాయకులు నజీర్, షకీల్, సజ్జాద్, ఫహీమ్, చోటూభాయ్, జావీద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన అంబర్‌పేట టిడిపి ఇంచార్జ్ బిల్డర్‌ప్రవీణ్



బిఆర్ఎస్‌లో చేరిన బిల్డర్ ప్రవీణ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి టి.హరీష్‌రావు

హైదరాబాద్ నవంబరు 8ప్రభాతవార్త: అన్నిసర్వేలు బిఆర్ఎస్ గెలుపు ఖాయం చేశాయని, సిఎం కెసిఆర్ పాలనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్ రావు అన్నారు. బుధవారం కోకాపేటలోని మంత్రి నివాసం వద్ద అంబర్‌పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బిల్డర్‌ప్రవీన్ నేతృత్వంలో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి కుట్రలుపన్నినా రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, సిఎం కెసిఆర్ అభివృద్ధి మోడల్ కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీ గెలుపుకోసం అందరూ కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన నేతలు రాచర్ల భాస్కర్, నల్ల అనిల్‌కుమార్, రజనీకాంత్, మధుసూదన్, రాజ్‌కుమార్, సుభాష్‌నాయక్, శివకుమార్, దినేష్ రేవల్లి, విన్ను, సాయికుమార్, జి.సత్యనారాయణ, శివ, దుర్గాప్రసాద్, ఫిలిప్స్, మహ్మద్ ఖాలీద్, బాలాజీ, నాగరాజు, హర్షవర్ధన్ సాయిమనీష్, విఠల్, ప్రవీణ్, రాజేశ, శ్రీనివాస్, సూరజ్ తదితరులున్నారు.

## వివేకానంద వెంటే మా పయనం

**బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు**



పార్టీలో చేరినవారికి కండువా కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

నిజాంపేట్, నవంబర్ 8, ప్రభాతవార్త : ప్రగతి నగర్‌లోని కెజిఆర్ కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన చేరికల కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ టిడిపి అధ్యక్షులు అనిల్ కరుటూరితో పాటు పలువురు టిడిపి నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పోరేషన్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అందిస్తూ నియోజకవర్గాన్ని అగ్రపథాన నిలిపామన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం, ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధిని చేపడతామన్నారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ టిడిపి అధ్యక్షులు అనిల్ కరుటూరి, ప్రగతినగర్ టిడిపి అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు కిరణ్ తలసాని, తెలుగు యువత ప్రెసిడెంట్ దిలీప్‌వర్మ, టిడిపి యూత్ సెక్రటరీ గంగాధర్, 7వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ ఏనుగుల శ్రీకాంత్‌రెడ్డి, 13వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ ఆవుల సురేష్ యాదవ్, 33వ డివిజన్ సీనియర్ నాయకురాలు 10వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ బాల నర్సమ్మలు పార్టీలో చేరారు.

## పెట్టుబడి సహాయం అందించిన ఘనత కెసిఆర్‌దే

**ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్, ఎమ్మెల్యే ముఠాగోపాల్**




ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ రైతాంగానికి 'రైతుబంధు' ద్వారా పెట్టుబడి సహాయం అందించి ఆదుకున్నారని ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ, నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ కన్నాయాదవ్,డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యసిద్ధించి 75 సంవత్సరాలు అయిందని, నాటి నుంచి నేటి వరకు ఏ ప్రధానమంత్రైనా, ముఖ్యమంత్రైనా రైతుకు పెట్టుబడి సహాయం ఇచ్చిన సందర్భాలు లేవని, రైతాంగానికి కడుపులోపెట్టుకుని చూసుకోవాలనే ఆలోచన వారెవరికి రాలేదని, కేవలం ఒక్క సిఎం కెసిఆర్‌కే ఆ ఘనత దక్కిందని అన్నారు. ఇటు రైతాంగానికి పెట్టుబడి సహాయం అందించడంతో పాటు మరోవైపు పేదల సొంతింటి కలను 'డబుల్‌బెడ్‌రూమ్' ఇళ్ళ నిర్మాణం రూపంలో సాకారం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని, అర్హులైన వారందరికి ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ముఠాపద్మానరేశ్, మాచ్ల పద్మజ, గడ్డమీది శ్రీనివాస్, జైయువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి, గడ్డమీది శ్రీనివాస్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముచ్చకుర్తి పద్మ, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, పాశం రవి, పోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపిని గెలిపించాలి

**బిసి సంఘాల నేతల పిలుపు**

హైదరాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు రాజ్యాధికారం దక్కాలంటే బిజెపి పార్టీని గెలిపించుకోవాలని వివిధ బిసిసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజార జాతుల సంక్షేమసంఘం అధ్యక్షులు మీనగ గోపీ, యాదవ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్‌యాదవ్, ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పిట్ల నాగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బిసి ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ ప్రజలు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. బిజెపిని అధికారంలోకి తీసుకొస్తే ఈటెల రాజేందర్‌ను ముఖ్యమంత్రి చేస్తామని మోదీతమకు హామీ ఇచ్చారన్నారు. బిజెపికి స్పష్టమైన మెజారిటీ ఇవ్వాలని 9నుంచి జోగులంబ అమ్మవారి ఆలయం నుంచి ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# అట్టహాసంగా దానం నాగేందర్ నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరిన దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త : ఖైరతాబాద్ నియోజవకర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే మాజీ మంత్రి దానం నాగేందర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, కార్పోరేటర్లు ముఖ్య నాయకులు వెంటరాగా ఖైరతాబాద్‌లోని ప్రధాన కూడలి వద్ద వేలాది మంది కార్యకర్తలతో దానం నాగేందర్ ఖైరతాబాద్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యకర్తలు, అభిమానులు నినాదాలు, కోలాటాలతో ఆ ప్రాంగణమంతా మారుమోగింది. కార్యకర్తల నృత్యాలు, పాటలు ఆనందోత్సావాలు, నియోజకవర్గంలోని కార్పోరేటర్లు ముఖ్య నాయకుల సమక్షంలో దానం నాగేందర్ ర్యాలీగా వెళ్ళి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు అనంతరం దానం నాగేందర్ మాట్లాడుతూ కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రిగా కావాలని తెలంగాణ ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. తెలంగాణ సాధించిన స్ఫూర్తి ప్రధాత, తెలంగాణ జాతిపిత కెసిఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువస్తున్నారన్నారు. తాను గతంలో 9సార్లు పోటీ చేయడం జరిగిందని, ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో నిలిచానని చెప్పుకొచ్చారు. ఈసారి కూడా ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా కార్యకర్తల సహకారంతో నియోజకవర్గ ప్రజల అండదండలతో భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, కార్పోరటర్లు వెల్దండ వెంకటేష్, సంగీత శ్రీనివాస్ యాదవ్, మహాలక్ష్మీ రామన్ గౌడ్, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్‌రెడ్డి, ఫిల్మింనగర్ 18బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగరావు, బోయ తిరుమలేష్ నాయుడు, మంగళారపు లక్ష్మణరావు తదితరులు పాల్గొనగా అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.



ప్రధాని మోదీకి వినతి పత్రాన్ని అందిస్తున్న వెన్న ఈశ్వరప్ప

## వీరశైవ లింగాయత్ లింగ బలిజలను ఓబిసి జాబితాలో చేర్చాలి

సైఫాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్ లింగబలిజలను ఓబిసి జాబితాలో చేర్చాలని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానిని ఎల్‌బి స్టేడియంలో సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ కులంతోపాటు మిగిలిన 32 కులాలను కూడా ఓబిసి జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేయడంతో ప్రధాని సానుకూలంగా స్పందించారని, వచ్చే క్యాబినేట్ సమావేశంలో అమోదించి ఓబిసి జాబితాలో చేర్చుతామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## కార్వాన్ సెగ్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉస్మాన్ బిన్ నామినేషన్



మెహిదీపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉస్మాన్ బిన్ మహ్మద్ హాజ్‌రి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కార్వాన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి గోల్కొండ తహశీల్దార్ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను ఆర్ఓ అధికారి కొమరయ్యకు అందజేశారు. అనంతరం ఉస్మాన్ బిన్ మాట్లాడుతూ..కార్వాన్ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీని ఓడించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కార్వాన్‌లో మజ్లిస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతోనే కార్వాన్ నేటికి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్వాన్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట నాయకులు నాగారం వేణుగౌడ్, అహ్మాజద్‌ఖాన్, మక్బూల్ కార్యకర్తలు పాల్గొన్నారు.


## అలయ్-బలయ్ దసరా మిలాప్




బేగంబజార్, నవంబర్ 8 ప్రభాతవార్త: సమాజంలో మాదిగలు మరింత గుర్తింపు పొందాలంటే విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాలతోపాటు ఆర్థిక రంగాలల్లో అభివృద్ధి సాధించాలని చుడీబజార్ అరుధంతీ సేవా సంఘం అధ్యక్షులు మిద్దె కృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్‌లు పేర్కొన్నారు.ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడు కూడా ఆలయ్-బలయ్ దసరా మిలాప్ నిర్వహించారు.సేవా సంఘం కింద ఉన్న 36బస్తీలకు చెందిన సంఘం ప్రతినిధులున్నారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు డి.వెంకటేష్,సంజీవ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. సంఘం పెద్దలను శాలువ కప్పి సన్మానించారు. విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ రెబెల్ అభ్యర్థి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చడం వల్లనే పార్టీలో చేరడం జరిగిందన్నారు.



మంచిరేవులలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్

## తనకు, మంత్రికి రాజకీయాలు అంటగట్టడం సరికాదు

సైఫాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా రేకుర్తి మండలానికి చెందిన కొంత మంది ముస్లిం మహిళలు తనపై తప్పుడు ఆరోపణలు చేసి రాష్ట్ర మంత్రి గంగుల కమాలాకర్ అనుచరుడినని కుల రాజకీయాల్లోకి లాగుతున్నారని బాధితుడు రత్నాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ మహిళలు తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవాలు లేవని స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువు కోసం టర్కి నుంచి కరీంనగర్‌కు వచ్చిన ఒక కుటుంబం స్థిరపడిందన్నారు. ఆ కుటుంబంలో ఒక వ్యక్తి సర్వే నెంబరు 194తోపాటు మరికొన్ని సర్వే నెంబర్లలో 4, 5 వందల మంది రైతులకు చెందిన 4,500 ఏకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని 1996 నుంచి ముగ్గురు జిల్లా కలెక్టర్లు తెలియజేయడం జరిగిందన్నారు. 2022లో హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టుల నుంచి స్టేలు తీసుకుని ఆ భూముల రైతులను ఆ వ్యక్తి భయబ్రాంతులకు గురిచేశారని, అతనిపై ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సికింద్రాబాద్‌లో బిజెపి జెండా ఎగరవేస్తాం

**బిజెపి అభ్యర్థి మేకల సారంగపాని**



అడ్డగుట్టలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి మేకల సారంగపాని తదితరులు

అడ్డగుట్ట, నవంబర్ 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి అభ్యర్థి మేకల సారంగపాని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్ లోని తుకారాంగేట్, వడ్డెర బస్తీ, బోయ బస్తీ, బుద్దా నగర్, సాయి నగర్, నందనార్ నగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, కన్నాభిరామ్, మహేందర్, సాయిబాబా, నరేందర్, రాము వర్మ, నాగుల శ్రీనివాస్, చారి, వేణుగోపాల్, శారధ మల్లేశ్, నాగపూరి రాజు గౌడ్, హంసరాజ్, నందు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎస్‌బిసి ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్‌మేళా

హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త: చేతివృత్తి కళకారులు, నిరుపేద చేనేత వృత్తి కార్మికులను ఆదుకునేందుకు సామాజిక బాధ్యతగా హెచ్‌ఎస్‌బిసి ప్రతియేటా నిర్వహించే హెల్పింగ్ హ్యాండ్స్ మేళాను బుధవారం ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ లావిడ్య, కెవిఎం ప్రసాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలు సంయుక్తంగా కలిసి ప్రారంభించారు. ఈమేరకు సోమాజిగూడ శాఖలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చేనేతలకు, నిరుద్యోగ యువతకు అండగా నిలవడం కోసం హెచ్‌ఎస్‌బిసి బ్యాంక్ చేస్తున్న కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత 20ఏళ్లనుంచి హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈయేడు, చేతివృత్తుల, చేనేత వృత్తులకు సంబంధించిన ప్రభుత్వేతర సంస్థల వారిని ఆహ్వానించామన్నారు. దేశవ్యాప్తంగా 14 బ్రాంచ్‌లలో 50కిపైగా సంస్థలు వారి స్టాల్స్‌ను ఏర్పాటు చేసేకునే సదుపాయం కల్పించి, మహిళలు, వృద్దులు, వికలాంగులు, వింతంతువుల తయారు చేసిన ఉత్పత్తులను ప్రజలకు అందబాటులో ఉండేలా మేళా నిర్వహించడం ద్వారా వారికి ఆర్థికంగా చేయూతన ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈమేళా నెల 10వరకు దేశవ్యాప్తంగా ఉన్న అన్నిశాఖల్లో నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షకురాలు సౌమ్య తెలిపారు.

## అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డి**



ర్యాలీగా నామినేషన్‌కు వెళ్తున్న రోహిన్‌రెడ్డి

హైదరాబాద్,నంబర్ 8,ప్రభాతవార్త: అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆపార్టీ అభ్యర్థి రోహిన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం వేలాదిమందితో కలిసి సిసిఎల్‌రోడ్‌లోని రిటర్నింగ్ కార్యాలయంలో మాజీ ఎంపి వి.హనుమంతరావు ,పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆర్‌వో అపర్ణకు తన ఎన్నికల నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు రత్నానగర్ హన్‌మాన్‌టెంపుల్‌లో పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్‌వో కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రోహిత్‌ంరెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట్‌లో కాంగ్రెస్‌కు ఓటువేసి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. తన వెంట నామినేషన్‌కు వచ్చిన స్పందన స్ఫూర్తితో ఎన్నికల్లో విజయం సాధిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసికార్యదర్శులు లఖ్‌పతి యాదగిరి గౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఉషశ్రీగౌడ్, జ్యోతిగౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్,చిట్టేడి నర్సింహ్మారెడ్డి, కె.మురళీకృష్ణ ,యూత్‌కాంగ్రేస్ అధ్యక్షులు మోతే రోహిత్, ఎన్ఎస్‌యుఐ అభిజిత్ యాదవ్,గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆధారాభిమానాలు ఉన్నంతకాలం ప్రజల మధ్యే ఉంటా..

యూసుఫ్‌గూడ, నవంబర్ 8, ప్రభాతవార్త : జూబ్లి హిల్స్ నియోజక వర్గంలోని ప్రజల ఆధారాభిమానాలు ఉన్నంతకాలం తాను ప్రజల మధ్యే ఉంటానని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న నవీన్‌యాదవ్ అన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2014లో ఎమ్ఐఎమ్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశానని నిలవడం జరిగిందని తనకు ప్రజలంతా మద్దతు ఇవ్వడంతో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పార్టీ కార్యక్ర మాలు చురుకుగా చేయడం జరిగిందని అన్నారు. 2018 జనరల్ ఎన్నికల్లో సీటు ఇవ్వక పోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని తనకు 19వేల ఓట్లు వచ్చాయన్నారు.నవీన్‌యాదవ్ లాంటి స్థానిక నాయకులు పోటీలో ఉండాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. 15సంవత్సరాల నుంచి తనను నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం తాను ఈసారి కూడా ఎమ్ఐఎమ్ పార్టీ సీటు ఇవ్వక పోవడంతో స్వతంత్ర అభ్యర్థిగానే పోటీ చేస్తున్నారన్నారు.జూబ్లిహిల్స్ నియోజక వర్గంలో ప్రజలు భయంతో బతుకుతున్నారని నాయకత్వ మార్పు కోసం కోరుకుంటున్నారన్నారు.ప్రజలకు సేవ చేయాలనే ఒకే ఒక్క సంకల్పంతో జూబ్లిహిల్స్ నియో జక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నానని తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు భారీ ర్యాలీతో వెళ్ళి నామినేషన్ వేసి ప్రజల దగ్గరికి వెళతానని ప్రజల పక్షాన ఉంటానన్నారు.



బహదూర్‌పుర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ధశరథ్ సింగ్ రాథోడ్‌కు నామినేషన్ పత్రం అందజేస్తున్న బిజెపి అభ్యర్థి వై.నరేష్

## అర్హతలేని వ్యక్తికి టికెట్ ఇచ్చారు



విలేకరు సమావేశంలో మాట్లాడుతున్న బండపల్లి సతీష్

సికింద్రాబాద్, నవంబర్ 8 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏమాత్రం అర్హతలేని, పలు పార్టీలు మారి వచ్చిన వ్యక్తికి బీజేపీ టికెట్ కేటాయించి తనకు తీరని అన్యాయం చేశారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండపల్లి సతీష్ బగ్గుమన్నారు. బీజేపీ పార్టీ అభివృద్ధికి దశాబ్దాల కాలంగా సేవలు చేస్తున్న వారిని కాదని ఇటీవలే పార్టీలో చేరిన వ్యక్తికి టికెట్ ఇచ్చారని తెలిపారు. సీతాఫల్‌మండి కార్యాలయంలో బుదవారం జరిగిన విలేకరుల సామావేశంలో మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి గత ఎన్నికల్లో పార్టీ క్యాడర్ బలహీనంగా ఉన్న సమయంలో విజయం సాధించడం కోసం వ్యాయప్రయాలకోర్చి తీవ్రంగా కృషి చేసినప్పటికి ఓటమి పాలయ్యాయనని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకొని ఎన్నికలకు సిద్దంగా ఉన్నానని అన్నారు. టికెట్ కేటాయించడంలో ఆలస్యం చేయడం వల్ల పార్టీలో అసంతృప్తులను బుజ్జగించడంతోనే కాలం సరిపోయిందని, ప్రచారం చేసుకోడానికి సమయం సరిపోని కారణంగా అపజయం పాలయ్యానని తెలిపారు.

## మైనంపల్లి సతీమణి ఇంటింటి ప్రచారం



అల్వాల్, నవంబరు 8 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సతీమణి వాణి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఎంహెచ్ఆర్ కాలనీలో పర్యటించిన ఆమెకు కాలనీ వాసులు నుంచి మంచి స్పందన లభించింది. పేద, బలహీన, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసేది కాంగ్రెస్ మాత్రమే అని మద్దతుగా నిలవాలని వాణి కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారెంటీలను ఆమె ప్రజలకు వివరించడం జరిగింది. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం తన భర్త చేసిన కృషిని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు సంతోష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నవాజ్ గుల్బర్గా దర్గాలో ప్రత్యేక పూజలు



హజరత్ కాజాబండి నవాజ్
గుల్బర్గా దర్గాలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చున్ను పాషా

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 8, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ మూసాపేటకు చెందిన నాయకులు పాషా ఆధ్వర్యంలో హజరత్ కాజాబండి నవాజ్ గుల్బర్గా దర్గాలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటూ కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావు మరొకసారి గెలిచి ప్రజలకు సేవ చేయాలని చున్ను పాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సయ్యద్ ఫయాజ్, ఎండి కాజాపాషా, ఎండి గౌస్‌పాషా, యండి అబిద్, రఫిక్, టింకు, చైతన్య, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన క్రాకర్స్‌అందించటమే లక్ష్యం

ధర్నాచౌక్, నవంబర్ 8, ప్రభాతవార్త: నాణ్యమైన క్రాకర్స్ అతి తక్కువ ధరలకు హైదరాబాద్ వాసులకు అందించటమే హైదరాబాద్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హాకా) ప్రధాన లక్ష్యమని ఆ సంస్థ జనరల్ మేనేజర్ ఎస్.వి.ప్రసాద్ తెలిపారు. బుధవారం సాయంత్రం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో హాకా క్రాకర్స్ స్టాల్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా హాకా ఆధ్వర్యంలో ఈ స్టాల్స్ ఏర్పాటుచేయటం జరుగుతోందని, నగర ప్రజలకు కూడా హాకా అంటే నాణ్యతకు మారుపేరనే నమ్మకం ఉందని తెలిపారు. బిజినెస్ మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ ఈనెల 8 నుండి 12 వరకు కొనసాగే ఈ హాకా స్టాల్స్‌లో ప్రజలకు అన్ని రకాల క్రాకర్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. స్టాల్స్‌కు ఎటువంటి ప్రమాదాలు అవకాశం లేకుండా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కే.శోభారాణి, ఎస్.శ్రీనివాస్, కే. శేషగిరి, కే.భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలను విడుదలకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వాలి



అఫ్జల్‌గంజ్,నవంబర్ 8ప్రభాతవార్త: పెండింగ్ డి.ఏ లను విడుదలకు ఎన్నికల కమీషన్ అనుమతి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం వినతి పత్రం అందచేశారు. దీపావళి పురస్కరించుకుని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ఎదురు చూస్తున్న మూడు పెండింగ్ డి.ఏలను విడుదలకు అనుమతి రాష్ట్ర ఎన్నికల కమీషన్ అధికారి వికాస్‌రాజ్‌ను కోరారు. కేంద్రసంఘం ప్రధాన కార్యదర్శి జగదీష్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన లాస్య నందిత



నామినేషన్ దాఖలు
చేస్తున్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, నవంబర్ 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్‌కు 2 నామినేషన్ సెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న సతీమణి గీతా, బిఆర్ఎస్ నేత పనస సంతోష్‌లు పాల్గొన్నారు. అదే విధంగా జాజుల భాస్కర్ శ్రమ జీవి పార్టీ నుంచి, బి.కిరణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## నీతివంతమైన పాలనపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సవాల్**



కూకట్‌పల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త : మాధవరం కృష్ణారావు మీ పార్టీ నీతివంతమైన పాలనపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదలచేసి ఓటు అడగాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సవాల్ విసిరారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బేగంపేట్ డివిజన్‌లో అల్లంతోట, మయూరి మార్గ్ ద్వారా ఆర్కేటవర్ ద్వారకాదాస్, చికోటి గార్డెన్ ప్రాంతాలలో సోనియాగాంధీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను బండి రమేష్ ఇంటింటా పాదయాత్ర చేసి ప్రచారం చేస్తూ వివరించారు. ఈ ఎన్నికల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం రమేష్ ప్రారంభించారు. అనతంరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పిట్టకథలు చెప్పిన కెసిఆర్ బిసిం బంధు అన్నావు కదా ఈ డివిజన్‌లో ఎంతమందికి ఇచ్చివు ? ఈ నియోజవకర్గంలో మీ అనుచరులు భూ కబ్జాలు చేస్తూ ఉంటే నువ్వు పెట్టే మోసపూరితమైన పథకాలను ప్రజలు నమ్మే ప్రసక్తేలేదన్నారు. మీకు మీపై నమ్మకం ఉంటే శ్వేతపత్రాన్ని విడుదలచేసి ఓటు అడగాలి, అసలు మీకు నైతికంగా ఓటు అడిగే హక్కులేదని అన్నారు. అహంకార నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేరోజులు దగ్గర్లోనే ఉన్నాయనీ కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే పథకాలను మేము ప్రతి గడపకు అందించిన వెంటనే ప్రజలు మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తూము వేణు, రమేష్, సురేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో అంజన్‌కుమార్ యాదవ్ పూజలు

చిక్కడపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ బుధవారం అడిక్‌మెట్ హనుమాన్ దేవాలయంలో నామినేషన్ వేయడానికి ముందు స్వామివారి సన్నిధిలో సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్‌తోకలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు నామినేషన్ పత్రాలను స్వామివారి చెంత పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ రామనగర్ గుండు, రామ్‌నగర్ చౌరస్తా, చేపల మార్కెట్, పటాన్‌బస్తీ, ముషీరాబాద్ చౌరస్తా, బోలక్‌పూర్ హౌజ్, కల్పనా రోడ్, పద్మశాలి కాలనీ, ఘంటసల గ్రౌండ్, సబర్మతినగర్ నగర్, అరుంధతినగర్, అశోక్‌నగర్, ఇందిరాపార్కు, బండమైసమ్మ, వార్త జాతీయ తెలుగు దినపత్రి కార్యాలయం మీదుగా ముషీరాబాద్ తహాశీల్దార్ కార్యాలయం మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వాజీద్‌హుస్సేన్, కల్పనాయాదవ్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనీల్‌యాదవ్, పార్టీ సీనియర్ నేతలు అమ్జద్ హుస్సేన్, బీసీ.వెంకటేశ్‌గౌడ్, అనీల్‌యాదవ్, సందీప్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, అంజిరెడ్డి, ఆవుల లోకేష్‌యాదవ్, సురేందర్‌రావు, బబ్లూయాదవ్, సంగపాక వెంకట్, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలే బిజెపి విజయానికి దోహదం చేస్తాయి



బోరబండలో బీజేపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఏపి రాష్ట్ర బిజేపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి

యూసఫ్‌గూడ, నవంబర్ 8, ప్రభాత వార్త : దేశప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలే బీజేపి పార్టీ గెలుపుకు దోహదపడతాయని ఏపీ బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం బోరబండలో బిజేపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలనకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నా రని బీజేపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మోదీ పథకాలను వివరించి బీజేపి అభ్యర్థి గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీజేపి అధ్యక్షులు వెంకటేష్, కుంభాల గంగరాజు, ప్రేమ్ కుమార్, గణేష్, కిలారి మనోహర్, శ్రీనువాస్ గౌడ్, షర్మీల జాదవ్, రూప, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ధర్నాచౌక్, నవంబర్ 8, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రతి పక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముషీరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత ముఠా గోపాల్‌దేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, స్థానిక బీఆర్ఎస్ నేతలు వి.శ్రీనివాసరెడ్డి, ఎడ్ల హరిబాబుయాదవ్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్, శివముదిరాజ్, సోమన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పాతబస్తీ యువజన కాంగ్రెస్ నాయకులు



మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్.పి. క్రాంతికుమార్,ఎస్.శైలజ దంపతులు

చార్మినార్, నవంబరు 8 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పాతబస్తీ ఛత్రినాక ప్రాంతానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్.పి. క్రాంతికుమార్, ఎస్.శైలజ దంపతులు మంత్రి కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రావణ్,కె.శ్రీనివాస్ యాదవ్, నాయకులు పి.భారత్,ఎస్.కరణ్ కుమార్,ఎ.నరసింహచారి, బి.కోటేష్,శ్యామ్ కుమార్, దశరధ్,సాయి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ పాతబస్తీలో బిఆర్ఎస్ పటిష్టత కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు.

# సమర్థ పాలన కోసం తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకుందాం

**ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందంటున్న నేతలు**

**గండిపేట మండలంలో జోరుగా ఇంటింటి ప్రచారం**



నార్సింగి మున్సిపల్ పరిధిలో బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న దృశ్యం

నార్సింగి, నవంబర్ 8 ప్రభాతవార్త : సమర్ధవంతమైన పాలన కోసం, రాష్ట్ర రాజధానికి ధీటుగా రాజేంద్రనగర్‌ను అభివృద్ధి చేసుకోవడం కోసం బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఆ పార్టీ సీనియర్ నేతలు లక్ష్మీ నారాయణ, బిక్షపతి యాదవ్‌లు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం గండిపేట మండల పరిధిలోని నార్సింగి, మంచిరేవుల, ఖానాపూర్, పుప్పాలగూడ తదితర ప్రాంతాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు కాషాయం జెండాలు చేత బట్టుకొని భారత్ మాతాకి జై... జై శ్రీరామ్... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ గడప గడపకు తిరిగి కమలం గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ప్రచారం కోసం వచ్చిన నాయకులకు మహిళలు హారతులు ఇచ్చి, నుదుట కుంకుమ బొట్లు దిద్ది మా ఓటు దేశ భవిత కోసం పాటు పడుతున్న కమలంకే వేస్తామని మాట ఇస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో యువ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యేకు పోటీ చేసే అవకాశం దక్కిందని, అండగా నిలిచి ఆశీర్వదిద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ది పతకాలు వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ కీర్తి,ప్రతిష్టలు భారీగా పెరిగాయని, ప్రపంచంలో వేగంగా అభివృద్ది చెందుతున్న ఏకైక దేశంగా భారత్‌ను మోడీ నిలిపారన్నారు. మోడీ పాలన రాజేంద్రనగర్‌లో కావాలంటే తోకల శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యమ్రకంలో బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి, ప్రభాకర్, జైపాల్‌రెడ్డి, గణేష్, కృష్ణ, ఆదిత్యరెడ్డి, నాగేష్, శివరాజ్, చంద్రశేఖర్, బాల్‌రాజ్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**నేడు భారీ ర్యాలీతో నామినేషన్ వేస్తున్న తోకల ..**

రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి గురువారం భారీ ర్యాలీతో మైలార్‌దేవుపల్లి నుంచి రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం వరకు వచ్చి నామినేషన్ వేస్తున్నారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో తరలి రావాలని బిజెపి సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డిలు పేర్కొన్నారు.

## ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



గండిపేట మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్న గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సిహ్మ, సీనియర్ నేతలు పి.చంద్రశేఖర్‌రెడ్డి, గణేష్

నార్సింగి, నవంబర్ 8 ప్రభాతవార్త : బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ గండిపేట మండలంలోని మంచిరేవుల, నార్సింగి, మణికొండ, ఖానాపూర్, గౌలిదొడ్డి, పీరం చెరువు, బండ్లగూడ ప్రాంతాలతో పాటు అత్తాపూర్, రాజేంద్రనగర్ డివిజన్లలో సైతం బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ, సీనియర్ నేత పి.చంద్రశేఖర్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మంచిరేవుల మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున ఇతర పార్టీల నాయకులను బిఆర్ఎస్‌లోకి తీసుకు వస్తున్నారు. గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని, అన్ని వేళలా అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు భారీ మెజారిటీని ఇవ్వాలని కోరుతున్నారు. బిఆర్ఎస్ నేతల ప్రచారానికి ప్రజల నుంచి సైతం అనూహ్య స్పందన వస్తుంది. భారీ జెండాలు పట్టుకొని, భాజా బజంత్రీలతో కాలనీలు, బస్తీలలోని రోడ్లన్నీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని, జై తెలంగాణ... జైజై తెలంగాణ... అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇంకా కండువాలు, కరపత్రాలు ముద్రించుకుంటుంటే బిఆర్ఎస్ నాయకులు ఓ దఫా ప్రచారంను పూర్తి చేశారు. నార్సింగికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు అబ్దుల్ ఖలీల్‌తో పాటు యువకులు అజీం, జబ్బర్, ఇస్మాయిల్, మీర్జా తదితరులను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు.

## నేరాలకు పాల్పడకుండా సంతోషకరమైన జీవితాన్ని గడపండి

**డీసీపీ శభారీష్**



దుండిగల్, నవంబర్ 8, ప్రభాతవార్త : తెలంగాణ శాసనసభ ఎన్నికలు, 2023కి సంబంధించి బుధవారం మేడ్చల్ డీసీపీ శభారీష్ పేట్ బషీరాబాద్ డీసీపీ కార్యాలయంలో మేడ్చల్ జోన్ పోలీస్ స్టేషన్ రైడీ షీటర్లతో సమావేశం నిర్వహించి ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏసీపీ పేట్ బషీరాబాద్, ఏసీపీ మేడ్చల్ అన్ని పోలీస్ స్టేషన్‌ల ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను ప్రజలు మరోసారి ఆదరిస్తారు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



గాయత్రినగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, నవంబర్ 8, ప్రభాతవార్త : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరో మారు ఆదరించి తమను గెలిపిస్తారని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. బుధవారం గాయత్రినగర్, లక్ష్మీ నగర్, వివేకానంద నగర్, తులసీ నగర్, పర్వత్‌నగర్, రామారావు నగర్ బస్తీలలో పలు అసోసియేషన్ కమిటి సభ్యులు నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజి మంచినీరు వంటి మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో ఈప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దడం జరిగిందని ప్రజలంతా సుఖ సంతోషాలతో దీవిస్తున్నారన్నారు. ప్రధానంగా రామారావు నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న నాలా సమస్యకు పరిష్కారం చూద్దామని అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఫ్లైయర్ ద్వారా సమస్య పరిష్కారం అయిందన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ కానీ, బీజేపి కానీ ఏనాడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ నియోజక వర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, జాహేద్ షరీఫ్, నాగుల సత్యం, కొండం సంపత్‌రెడ్డి, లక్ష్మణ్ గుప్త, సంజీవరెడ్డి, రోనంకి జగన్నాథం, సామకొండల్‌రెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 22స్థానాల్లో "ఆల్‌ఇండియా నేషనల్ రక్షసేన "పోటీ

**ఏఐఎన్ఆర్ఎస్ కన్వీనర్ ప్రసన్న**

హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త: రాష్ట్రంలోని 22స్థానాల్లో ఆల్‌ఇండియా నేషనల్ రక్షసేన (ఏఐఎన్ఆర్ఎస్) పోటీ చేస్తుందని ఆపార్టీ కన్వీనర్ ప్రసన్న తెలిపారు. బుధవారం సాయంత్రం లక్డీకపూల్‌లో పార్టీ కార్యాలయాన్ని పార్టీ అధ్యక్షులు నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మమ్మాద్ షాహిద్‌ఖాన్,బోధన్ అభ్యర్థి రామకృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఏఐఎన్ఆర్ఎస్ అనేది ఇప్పటి దాకా ఉద్యోగ సంఘంగా ఉద్యోగులకు సేవలు అందించిందన్నారు. జాతీయ స్థాయిలో అందరి మన్ననలు పొందిన సంఘం ఇటీవల పార్టీగా రిజిస్ట్రేషన్ చేసినట్లు కన్వీనర్ తెలపారు. ఉద్యోగుల మధ్యకుల,మతాలకు అతీతంగా ఎలా పని చేసిందో రాజకీయంగానూ అలాగే పనిచేయనుందన్నారు. ఇద్దరు అభ్యర్థులు గురువారం నామినేషన్ వేస్తారని మిగతా అభ్యర్థులను ప్రకటించి నామినేషన్ ప్రక్రియపూర్తిచేస్తామన్నారు.

## శివరాంపల్లిలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబరు 8 ప్రభాతవార్త : గుట్టు చప్పుడు కాకుండ శివరాంపల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై అత్తాపూర్ పోలీసులు దాడి చేసి నలుగురు యువతులతో పాటు ఇద్దరు విటులను అదుపులోకీ తీసుకున్నారు. అత్తాపూర్ పోలీసులు కథనం ప్రకారం.. శివరాంపల్లి ప్రభాకర్‌జీ కాలనీలోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండ కొంత మంది కలిసి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు బుధవారం వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై దాడి జరిపారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client a reputed Home Finance Company decided to grant loan to Smt. Anjali Chawan, W/o Madhav Chavan, aged about 27 years, Occ: Private Employee, R/O H.No.2-2-1055/91/15/F, Bathukammakunta, Amberpet, Hyderabad, Telangana State, on her approaching my client to purchase Schedule of Property mentioned below from (1) P. Mounika W/O P. Sreedhar, aged about 35 years, Occ: Private Employee and (2) P. Meghana W/O Santhosh Kumar, aged about 31 years, Occ: Private Employee, both are R/O H.No.2-2-1055/91/15/F, Bathukammakunta, Amberpet, Hyderabad, claiming themselves as the owners having 70:30 share in below mentioned schedule of property by virtue of registered Will Doc. No. 25/III/2022 dated 16.03.2022 registered before SRO, Chikkadapally executed by their mother Smt. P.Aruna and that she died on 21.04.2022 thus the said vendors claim that they have become beneficiaries to the Will. The vendors declare that subsequent to the death of Testatrix the beneficiaries neither they have recorded any registered document nor they have entered into any Agreement of Sale with any person other than the purchaser Smt. Anjali Chawan. Any person/s, Financial Institutions, Banks having right, title, objections or claims in respect of schedule of property shall submit their claims **within 7 days** from the date of publication to the undersigned along with documentary evidence and no claims shall be entertained thereafter. **SCHEDULE OF PROPERTY:** All that piece and parcel of South Western Portion of House bearing GHMC No. 2- 2-1055/76/A/2/A (New) (PTIN No.1090207093), GHMC No. 2-2-1055/76/A/2 (Old), admeasuring 36.66 Sq. Yds, out of 166 Sq. Yds situated at Bathukammakunta, Amberpet, Hyderabad, Telangana State, and bounded by: **NORTH:** Portion of House No. 2-2-1055/76/A/2/A; **SOUTH:** 20' Wide Road; **EAST:** Portion of House; **WEST:** 20' Wide Road.

**Sd/- Dr. C.S. CHAKRAVARTHY**
**ADVOCATE**
Chamber at Ground Floor, H.No.16-11-16/T/4, "Master's Nilayam", West Prashanth Nagar, Moosarambagh, Hyderabad – 500 036, Telangana State.
**Cell No. 9391046708, 7901240898**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Mrs.Aveli Mangala Gowri, C/o. Mr.Aveli Damodar, aged about 28 years, Occ: Household, R/o.1-2-151/GC201, On Plot No.187 and 188 New Green City, Budwel, near APR Swimming Pool, Rajendernagar, Ranga Reddy District, Telangana - 500030 is the owner of House bearing Municipal No.1-2-151/GC/201, on bearing Plot Nos.201, 202, 187 & 188, in Survey No.483, admeasuring 756 Sq.yds., consisting of ground + 2 upper floors, situated at "New Green City", Budvel Village, Rajendranagar Mandal, Ranga Reddy District., T.S., having acquired from Mr.A. Damodar vide a Gift Deed registered as document No.8395/2023 dt.31.07.2023. My client submits that her predecessor in title Mr.A.Damodar has purchased the said property from an auction sale from SBI vide a Sale Certificate dated 495/2020 dt.20.01.2020, and SBI has not handed over the original link documents registered sale deed No.4179/1996 dt.03.12.1996 and General Power of Attorney No.108/2007 dt.28.09.2007 as the previous vendors have not submitted the same to SBI.

If any person/persons, who is holding the said original documents, deals with the above said property in lieu of missing original link document shall be at their own risk and shall be prosecuted or finds/has found the said documents or has any objections, the same may be returned or informed to the undersigned within 7 days from the date of this publication.

**Mr.J.Madhu**
**Advocate,**
Opp. Secunderabad Nursing Home Hospital, West Marredpally, Secunderabad - 500026
**Mobile - 9701491434**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR, HYDERABAD-SOUTH, AT : ERRAGADDA.**
**A.B.R.C.F. NO. 190 OF 2022**

M/s. KODALI CHITS (P) LTD., **... DISPUTANT**
**AND**
M. LAKSHMAN RAO & OTHERS **.... OPPONENTS**

To
1). M. LAKSHMAN RAO, S/o. M. Appala Rao, R/o. H.No.17-10-321, Kakinada (Urban) Kakinada, East Godavari, A.P.- 533 001.
2). M. PARDHA SARADHI REDDY, S/o. M. Venkat Reddy, R/o. H.No : 7-1-414/58, Srinivasa Nagar East, S.R. Nagar, Hyderabad – 500 038.
3). G. RAVI, S/o. G. Rama Swamy, R/o. 8-2-296, Flat No. 109, Jishnu Homes, Banjara Hills, Hyderabad – 500 037.
4). C. DINAKARA NAIDU, S/o. Veera Raghavulu Naidu, R/o. Flat No. 102, 1 st Floor, Mandani Complex, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-82.

Please take notice that the above dispute is filed Disputant against you and other for recovery of **Rs.3,69,000/-** and the same is posted to dated : **21-11-2023,** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Hyderabad-South, 8-3-166/5/2, 2nd Floor, Nayeem Estate, Adj. to Bata Show Room, Erragadda, Hyderabad, at **3.00 PM** if you fail to attend the said office on that day the case will be heard and decided exparte.

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
**M/s. KODALI CHITS (P) LTD.,**
Rep by it's Authorized Representative / Foreman, Regd. Office / Branch office at H.No : 7-1-28/3 ABCD, Kodali Nilayam, Leela Nagar, Ameerpet, Hyderabad -16.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR, HYDERABAD-SOUTH, AT : ERRAGADDA.**
**A.B.R.C.F. NO. 191 OF 2022**

M/s. KODALI CHITS (P) LTD., **... DISPUTANT**
**AND**
G. RAVI & OTHERS **.... OPPONENTS**

To
1). G. RAVI, S/o. G. Rama Swamy, R/o. 8-2-296, Flat No. 102, Jishnu Homes, Banjara Hills, Hyderabad – 500 037.
2). M. LAKSHMAN RAO, S/o. M. Appala Rao, R/o. H.No.17-10-321, Kakinada (Urban), Kothapakala, Kakinada, East Godavari, Andhra Pradesh.
3). CH. NAGA JYOTHI, W/o. M. Lakshman Rao, R/o. H.No.17-10-321, Kakinada (Urban), Kotha pakala, Kakinada, East Godavari, Andhra Pradesh.
4). C. DINAKARA NAIDU, S/o. Veera Raghavulu Naidu, R/o. Flat No. 115 & 116, Mandani Complex, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-82.

Please take notice that the above dispute is filed Disputant against you and other for recovery of **Rs.9,18,325/-** and the same is posted to dated : **21-11-2023**, for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Hyderabad-South, 8-3-166/5/2, 2nd Floor, Nayeem Estate, Adj. to Bata Show Room, Erragadda, Hyderabad, at 3.00 PM if you fail to attend the said office on that day the case will be heard and decided exparte.

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
**M/s. KODALI CHITS (P) LTD.,**
Rep by it's Authorized Representative / Foreman, Regd. Office / Branch office at H.No : 7-1-28/3 ABCD, Kodali Nilayam, Leela Nagar, Ameerpet, Hyderabad -16.

# 420లు కావాలా... అభివృద్ధి చేసే నాయకులు కావాలా...?

## కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు...



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబరు 8 ప్రభాతవార్త:** 420లు కావాలా... అభివృద్ధి చేసే నాయకులు కావాలాఅని ఎల్‌బినగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్‌అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఎల్‌బినగర్‌లో పోటీ చేసే కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులపై 420 కేసులున్నాయని, అలాంటి అభ్యర్థులు మనకు అవసరమా అని సుధీర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని ఎస్‌కెడినగర్‌లో ప్లంబర్స్ అసోసియేషన్ ఆద్వర ్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలకుఅండగా నిలవని, పట్టించుకోని కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎన్నికలు రాగానే ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లడుగుతున్నారని ఆరోపించారు. ఎల్‌బినగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిపై తప్పుడు ధృవీకరణ పత్రాలతో వీసాలు ఇప్పించి పలువురిని మోసం చేయడంతో ఆయనపై 420 కేసులు పెట్టారని ఆరోపించారు. అలాంటి వ్యక్తులకు అవకాశమిస్తే నియోజకవర్గ ప్రజలు మోసపోతారని అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేసుకునే నాయకుడగు కావాలా, ఢిల్లీలో మకాం వేసే నాయకుడు కావాలా అని ప్రజలు అలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల మధ్య ఉండి కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తికి ఓటు వేస్తే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. ప్లంబర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, గుర్తింపు కార్డులు ఇప్పిస్తానని, ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు కర్నాటి అనిల్‌చౌదరి, రమేష్‌నాయుడు, ముద్దగౌని సుమన్‌గౌడ్, ప్లంబర్ అసోసియేషన్ నాయకులు మక్తల ప్రసాద్, శివప్ప, రామస్వామి, సుధాకర్, రాములు, చిన్నరాములు, కేశవులు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, రామాలింగం తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

**సైదాబాద్, ప్రభాతవార్త:** ప్రతిపక్షాల మాయమాటలను నమ్మవద్దని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట శుభోదయ కాలనీలో ఇతర పార్టీకు చెందిన దాదాపు 200మంది బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ముచ్చటగా 3వసారి కెసిఆర్ ప్రభుత్వం వస్తుందన్నారు. బిఆర్‌ఎస్ మెనిఫెస్టో అన్ని వర్గాల వారికి లాభదాయకంగా ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో గొరిగె శ్రీనివాస్‌గౌడ్, గొరిగె సురేష్‌గౌడ్, లోతుకుంట రఘుపతిగౌడ్, బాబు గౌడ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, ముదుపు రాజిరెడ్డి, చీర తిరుమలేష్, మల్లేష్‌గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తా : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



నామినేషన్ వేయడానికి తరలి వెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 8 ప్రభాతవార్త:** మహేశ్వరం నుండి తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని తుక్కుగూడలో అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనుండి అట్టహాసంగా నామినేషన్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆయన మహేశ్వరంలో ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులను తుక్కు తుక్కుగా ఓడిస్తానన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమనీ అధికారంలోకి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సిఎం కెసిఆర్ దళితులను, మైనారిటీలను, యువతను.. అందరినీ మోసం చేశారని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన తనకు మద్దతుఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, జడ్పీ మాజీఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, కాకి ఈశ్వర్‌గౌడ్, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



కెఎల్‌ఆర్ నామినేషన్‌కోసం నిర్వహించిన ర్యాలీని ప్రారంభిస్తున్న భాస్కర్‌రెడ్డి

**భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో...** కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా ఆర్కెపురం డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం మండలం కేంద్రం వరకు బైక్ ర్యాలీతో బయలుదేరగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కెపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, బండి మధు, నల్లంకి ధనరాజ్‌గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, పగడాల శ్రీశైలం, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీ, నిర్మలారెడ్డి, రేణుక, కోటేశ్వరి పాల్గొన్నారు.

# మంచితనానికి రౌడీయిజానికి మధ్య పోటీ

## రాజశేఖర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలి

### దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా : మంత్రి హరీష్‌రావు..



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

**నేరెడ్‌మెట్, నవంబరు 8 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలో మంచితనానికి, రౌడీయిజానికి మధ్య పోటీ జరుగుతుందని, నియోజకవర్గ ప్రజలు మంచితనాన్ని ఎన్నుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్ జి.కె ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మైనంపల్లి డబ్బుల దాహాన్ని ప్రజలు ఓటుతో కరిగించే సమయం వచ్చిందన్నారు. పేదల పొట్టకొట్టే వారిని ప్రజలు ఎప్పటికి ఎన్నుకోవద్దన్నారు. మల్కాజిగిరిలో మరోసారి బిఆర్‌ఎస్ జెండా ఎగురవేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్నారు. రాజశేఖర్‌రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీ అందించాలని ప్రజలను కోరారు. సిఎం కేసీఆర్ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. కేసీఆర్‌ను 3వసారి ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. మంచికి మారుపేరైన మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించే దిశగా కార్యకర్తలు, నాయకులు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి, ఎంబీసి చైర్మన్ నందకింటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు బద్దం పరుశరామ్‌రెడ్డి, జితేందర్, ఉపేందర్‌రెడ్డి, వెంకన్న తదిదతరులు పాల్గొన్నారు.

# ప్రజలనుండి మైనంపల్లికి అనూహ్య స్పందన

## స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో వందలాది మంది చేరికలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, నవంబరు 8 ప్రభాతవార్త:** ఈస్ట్‌ఆనంద్‌బాగ్‌డివిజన్ పరిధిలోని ఉప్పరిగూడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మల్కాజిగిరి పరిధిలోని దుర్గానగర్‌లో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి విచ్చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్‌సింగ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, నయీమ్ ఖాన్, ములుగు శ్రీనివాస్, జిఎన్‌వి సతీష్‌కుమార్, జీడి సంపత్‌గౌడ్, కొండ గౌడ్, భాస్కర్, సాయినాథ్‌గౌడ్, నరేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, జలంధర్ రెడ్డి, నరసింహారెడ్డి, జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడుసార్లు గెలిచినా ఒరగబెట్టిందేమీ లేదు....

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తా: మల్‌రెడ్డి రంగారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన గంటఅనుపమ లక్ష్మారెడ్డితో మల్‌రెడ్డి రంగారెడ్డి

**హయత్‌నగర్, నవంబరు 8 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా పసుమాములలోని రామాలయంలో పూజలు నిర్వహించి అనంతరం పసుమాముల, కళానగర్, పెద్దఅంబర్‌పేలో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. 4వ వార్డు మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంగారెడ్డి వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాన్ని కేసీఆర్, కుటుంబ సభ్యులు దోచుకుంటుండగా... ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆయన కుమారుడికి అప్పగించారని ఆరోపించారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని మండిపడ్డారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న మున్సిపాలిటీ కేంద్రంలో అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉందన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసిచూపిస్తానని తెలిపారు. బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ మాజీఅధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ గంట అనుపమలక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ... మున్సిపాలిటీ నిధుల మినహా ఎమ్మెల్యే స్వంత నిధులు ఒక్కరూపాయి కూడా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీకి వెచ్చించ లేదన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు చామసంపూర్ణారెడ్డి, కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్, అనురాధసురేష్, పసుల రాజేందర్, పండుగల జయశ్రీరాజు, చల్లూరి మురళీధర్‌రెడ్డి, నాయకులు విజయశేఖర్‌రెడ్డి, కొండల్‌గౌడ్, సుప్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు కేసీఆర్ రాజకీయాల్లో ప్రాధాన్యత : మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్,నవంబరు 8 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కెపురం డివిజన్‌లోని వాసవిఆధ్యాత్మిక కేంద్రంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సబితాఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరూ ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలిపినందుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఇన్నాళ్లు పాలించిన పార్టీలు ఇవేమీ చేయకున్న ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందన్నారు. రూ.832 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.176 కోట్ల నిధులతో మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశామని వచ్చే విద్యా సంవత్సరంనుండి అందుబాటులోకి వస్తుందన్నారు. రూ.1200కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు యెగ్గే మల్లేశం, దయానంద్‌గుప్తా, రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, మురుకుంట్ల అరవింద్‌శర్మ, చంద్రశేఖర్‌గుప్తా, మొరిషెట్టి శ్రీనివాస్‌గుప్తా, రిషి పాల్గొన్నారు.

**తల్లికి ఓటు వేయాలని తనయుడి ప్రచారం....**

**సరూర్‌నగర్, ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె రెండవ తనయుడు పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డి మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి కారొ ్పరేషన్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి కాలనీ సంక్షేమ సంఘాలను, కాలనీవాసులను కలిసి తన తల్లికి మద్దతు ఇవ్వాలని కోరారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే సబితారెడ్డిని గెలిపించి అభివృద్ధిని, సంక్షేమాన్ని కొనసాగించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఆయన మహిళలను, కాలనీల పెద్దలను కలిసి సబితమ్మకు ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్‌ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

## : బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరుతున్న ఎడ్ల పరమేశ్వర్ తదితరులు

**ఉప్పల్, నవంబరు 8 ప్రభాతవార్త :** బిఎస్‌పి ఉప్పల్ అసెంబ్లీ ఇంచార్జీ ఎడ్ల పరమేశ్వర్ బుధవారం బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉప్పల్‌లో జరిగిన కార్యక్రమంలో బుధవారం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ ఇంచార్జీ రావుల శ్రీధర్‌రెడ్డిల సమక్షంలో ఆయన బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీలోనే పేదలకు న్యాయం జరుగుతుం దని, బిజెపి, కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పార్టీకోసం పనిచేసే వారికి తగుగుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు సాయిజెన్‌శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మాస శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం : రావుల శ్రీధర్‌రెడ్డి..**

**కుషాయిగూడ, ప్రభాతవార్త :** బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం బూత్ కమిటీల వారు బాధ్యతగా వ్యవహరించాలని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇన్చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కాప్రా డివిజన్‌లోని మల్లారెడ్డి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన బూత్ కమిటీ శిక్షణశిబిరానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల బిఆర్‌ఎస్ ఇంచార్జ్ రావుల శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బూత్ స్థాయి కార్యకర్తలకు, క్లస్టర్ ఇంఛార్జిలకు, గడప గడపకు బిఆర్‌ఎస్ పార్టీ మానిఫెస్టోను ఎలా తీసుకెళ్లాలి, ఓటర్లకు ఏ విధంగా అవగాహన కల్పిం చాలో వివరించారు. పక్కా ప్రణాళికతో ప్రచారం నిర్వహించి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత బూత్ కమిటీ సభ్యులదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్‌రెడ్డి, బైరి నవీన్‌గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవ..సామాజిక సేవ


## నేడు న్యాయ సేవల ప్రాధికారిక దినోత్సవం

**ఎల్.బి.నగర్, నవంబర్ 8 ప్రభాతవార్త:** లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో న్యాయపరమైన అంశాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలను కూడా చేపడుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఎ సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుంది. ఈనెల 9వ తేదీ గురువారం జాతీయ న్యాయ సేవల ప్రాధికారిక దినోత్సవం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలకు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టనుంది. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు వృద్ధులు, అనాధలు పేద విద్యార్థులకు సహాయం చేయడంకోసం అనేక సామాజిక కార్యక్రమాలకు లీగల్ సర్వీసెస్ అథారిటీ పూనుకుంది. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, మానవ అక్రమ రవాణా బాధితులు, మహిళలు, అంగవైకల్యం, కార్మికులు, కులమత కల్లోల బాధితులకు ఉచితంగా న్యాయ సలహాలు ఇవ్వడానికి లీగల్ సర్వీస్ అథారిటీ పూనుకుంది.

# ఎల్‌బినగర్‌లో ఎనిమిది నామినేషన్లు దాఖలు

**ఎల్‌బినగర్, నవంబరు 8 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు బుధవారం 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా అనికేత్, బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా రాయబండి పాండురంగం, యుగతులసి పార్టీ అభ్యర్థిగా గోరకంటి వినోద్ కుమార్, ప్రజాపార్టీ అభ్యర్థిగా నరేష్ మిద్దెల, స్వతంత్ర అభ్యర్థులుగా మూకురోజు పరిపూర్ణాచారి, సామ రంగారెడ్డి, మంచాల శ్రీకాంత్‌రెడ్డి తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# ఎల్‌బినగర్ నియోజకవర్గంలో బిజెపి విజయం సాధిస్తుంది : లచ్చిరెడ్డి



పార్టీలో చేరిన వారితో సామ రంగారెడ్డి, లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబరు 8 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బియన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో డివిజన్ నుంచి యువనాయకులు జితేందర్‌రెడ్డి, అశ్విన్‌రెడ్డి, వారి సహచరులు సుమారు 300 మంది యువకులు మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం నవకిషోర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రావు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ టార్గెట్ బాల్ ప్రెసిడెంట్ కప్‌కు ఎంపికైన నగర విద్యార్థిని




శ్రీనిఖను అభినందిస్తున్న దృశ్యం

**సైదాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** బైరామల్‌గూడలోని పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విరమల్ల శ్రీనిఖ డిసెంబరులో ఖాట్మాండులో జరిగే ఇంటర్నేషనల్ టార్గెట్ బాల్ ప్రెసిడెంట్ కప్ 2023-24కు భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించనుంది. శ్రీనిఖ గతంలో షిర్డీలో జరిగిన సబ్ జూనియర్ టార్గెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో కాంస్యపతకం అందుకుంది. కాగా చైర్మన్ ఎం.కొమరయ్య, డైరెక్టర్ ఆర్.అనితారెడ్డి, పిఇటి పి.సందీప్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# హస్తాన్ని గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి : మధు యాష్కీగౌడ్



ప్రచారంలో భాగంగా భారీ ప్రదర్శనతో వస్తున్న మధుయాష్కీగౌడ్

**ఎల్.బి.నగర్,నవంబరు 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందంజలో ఉంచుతామని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కిగౌడ్ పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్లో బుధవారం దుర్గామాత ఆశీస్సులు తీసుకున్న మధుయాష్కిగౌడ్ పాదయాత్రను చైతన్యపురి డివిజన్ ప్రెసిడెంట్ బండా సురేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భవానినగర్, మారుతినగర్, సాయినగర్ మీదుగా శివాజీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన కొనసాగింది. మార్గమధ్యలో దోశలు వేస్తూ, పలువురిని పలకరిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మధుయాష్కి గౌడ్ అభ్యర్థించారు. చైతన్యపురివాసులు చైతన్యవంతులని ఖచ్చితంగా తమ ఓటును హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మల్‌రెడ్డి రామిరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు వజీర్ ప్రకాష్‌గౌడ్, యోగేశ్వర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, వెంకటేష్‌చారి, రమేష్‌యాదవ్, చిన్నగౌడ్ పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం 13 నామినేషన్లు దాఖలు

**ఉప్పల్, నవంబరు 8 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బుధవారం వరకు మొత్తం 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో అధికారులు ఉప్పల్ సర్కిల్ కార్యాల యంలో నామినేషన్లకు ఏర్పాట్లు చేశారు. బుధవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డి తరపున ఆయన సతీమణి ఉప్పల్ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. విశ్వ భారత పార్టీ నుంచి బేతనభట్ల శివకుమార్, శివసేన తరపున ఎం.జగదీశ్‌రాజ్ నామినేషన్ దాఖలు చేశారు. మరో ఇండిపెండెంట్ అభ్యర్థి అమిరిశెట్టి దేవేందర్ మరో సెట్ నామినేషన్ వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటనరసింహారెడ్డి, సిఐ శ్రవణ్‌కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందెలను గెలిపించండి: వీరేందర్‌గౌడ్



అందెలను గెలిపించాలని ప్రచారం చేస్తున్న తూళ్ళ వీరేందర్‌గౌడ్

**సరూర్‌నగర్, నవంబర్ 8 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన అందెల శ్రీరాములుతో కలిసి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవత్సరాలవుతున్నా పేదల బతుకులు ఏ మాత్రం మారలేదని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో స్థానిక పేదలకు కాకుండా స్థానికులు కాని వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చారని ఆయన విమర్శించారు. తాము వ్యతిరేకించినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. బిజెపితోనే మార్పు మొదలవుతుందనీ ఈ మేరకు నియోజకవర్గంలో అందెల శ్రీరాములును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ చైర్మన్ మధుమోహన్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ నుండి బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్త మనోహర్‌రెడ్డి ప్రచారం రథాలను సిద్ధం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేసేందుకు ఆయన ప్రత్యేకంగా భారీ ఏనుగు బొమ్మలను తయారు చేయించారు. ఈ నేపథ్యంలో ఆయన ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు.
(సరూర్‌నగర్, ప్రభాతవార్త)